# నిబంధనలు మీకే

"ప్రజా సేవయే మా కర్తవ్యం" అని రాజకీయ నాయకులే కాదు, నోరులులేని ఎర్రబస్సులు కూడా చెప్తున్నాయి ఇప్పుడు. శ్రీకాకుళం వెళ్దామని బస్ ఎక్కాను. "టిక్కెట్ కోసం సరియైన చిల్లర ఇవ్వండి" బస్ మెట్లు ఎక్కుతుంటే కనపడ్డ బోర్డుచూసి సరిగ్గా ఆరురూపాయల ముప్పావలా ఇచ్చేను. చిల్లర ఇచ్చినందుకు కండక్టరు నన్ను మెచ్చుకుని శాలువా కప్పకపోయినా, ప్రశంసా పూర్వకంగా చూస్తాడని ఆశించాను. కాని, నా ముందున్నవ్యక్తి ఏడు రూపాయలిస్తే "పావలా దిగేటప్పుడు ఇస్తానుసార్" అని సంతోషంగా చెప్పిన వ్యక్తి నన్ను హైదరాబాద్ టెలివిజన్‌లో తెలుగు ప్రోగ్రాం చూసినట్టుగా చూసేడు. ఏమిటో వీళ్ళ మనస్తత్వం" అనుకున్నాను.

బస్‌లో కండక్టరు, డ్రైవరు, ప్రయాణీకులతోసహా ఎవ్వరు" అని ఉంది డ్రైవరు ఎదురుగా ఇదేమిటి వేదాంతం కూడా బస్‌లో ఎక్కగానే బోధిస్తున్నారులా ఉంది. ఒకవేళ విధివశాత్తూ ప్రమాదం జరిగినా "మనమెవరం" అనే వేదాంత ధోరణి ప్రయాణీకులకు కలిగించాలని కాబోలు అనుకున్నాను. ఆ లైను క్రిందనే ఒక చుట్టల కంపెనీ ప్రకటన అంటించి ఉంది. అప్పుడు గుర్తుకు వచ్చింది మిగతా భాగం "పొగత్రాగరాదు" అన్నది ఆ ప్రకటన క్రింద కప్పబడిపోయి ఉంటుందని.

ఈలోగా డ్రైవరుగారు ఎక్కారు, సదరు పెద్దమనిషి కూర్చోగానే గేరు ముట్టుకుని వెనక్కు ముందుకూ ఊడిపోతుందేమోనన్నట్లుగా ఊపి, తుపుక్కున ఉమ్మేసి అరంగుళాల చుట్ట నోట్లో పెట్టుకుని వెలిగించి, ఆ సుగంధ పరిమళాన్ని బస్ అంతా ఊసేడు. "బ్రదరూరైటుచెప్పు" అని అరచి, ఆ రైటు కోసం ఎదురుచూడకుండానే బస్ కదిలించేడు. నాకు కడుపులో తిప్పడం మొదలైంది.

"దయచేసి స్త్రీల సీట్లలో కూర్చొనరాదు" అని ఉంది. డ్రైవరు వెనకసీట్లో వారికి కేటాయించిన సీట్లలో మహిళామణులు కూర్చుని ఉన్నారు. ఈలోగా ఎవరో ఆఫీసర్లు వచ్చారు. ఆడాళ్ళను లేవదీసి ఆ సీట్లలో తమ ఆఫీసర్లను కూర్చోబెట్టాడు కండక్టరు "అదేటి బాబూ ఆడోళ్ళ

సీటు కదా అది'' అని, ఒక మహిళ అడిగింది. నుంచోవమ్మా అళ్ళు మా ఆఫీసర్లు అని కసిరేడు. వాళ్ళ ఆఫీసర్లు ఆడాళ్ళ సీట్లోకూర్చోవచ్చన్న మాట.

ఒక్క కుదుపుతో బస్ ఆగింది ఇద్దరు గబగబా బస్ ఎక్కి కండక్టర్ చేతిలో టిక్కెట్లు, యస్. ఆర్. లాక్కుని, అతన్ని దింపేసి చెకింగ్ మొదలుపెట్టారు. సగం బస్ అయింది. ఈలోగా గొడవ మొదలైంది. “ఏయ్ సీటిక్కెట్టేది?''— కండక్టరు బాబు దిగేటప్పుడు ఇస్తానన్నారండి. డబ్బులిచ్చేశాను'' అంటున్నాడు అతను. ఆ చెక్కింగ్‌వ్యక్తి కండక్టర్‌ని ఉద్దేశించి “ఏమోయ్ సత్యం?'' అన్నాడు. “నాకు తెలియదు సార్ అందరికీ ఇచ్చేశాను'' అన్నాడు. “దిగవోయ్ చాల్చాల్లే. అయిదొందలు ఫైన్ అయిపోగల్దు'' అని అతన్ని దింపేశారు.

కండక్టర్ అయిదు రూపాయలు తీసుకుని ఇలా అబద్దం చెప్పాడేమిటి? అని ఆలోచిస్తున్న అతని ముఖం మీద దుమ్ముకొట్టి బస్ కదిలింది.

•••••o•••••

# క్షమించు నేస్తం

బ్రతకటానికి ఉద్యోగమే చేయాలా? ఇంకేదైనా వృత్తి చేస్తే జీవించలేమా? కులవృత్తి చేసే వాళ్ళని ఎగతాళి చేయడం సబబేనా? ప్రభుత్వోద్యోగమే గౌరవప్రదమైనదా? ఇటువంటి ఎన్నో ప్రశ్నలు నిరుద్యోగుల మనసుల్లో....

ఆ సాయంత్రం గదిలో కూర్చుని ఆలోచిస్తున్నాను. ఉద్యోగం వచ్చి కొద్దికాలమే అయింది.

ఈలోగా

“ఏమండీ అన్న పిలుపు వినపడింది. రూమ్ తలుపు దగ్గరకు వెళ్ళి చూశాను. ఒక యువకుడు మా ఇంటిగలాయన్ను ఏదో అడుగు